క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

అమడగూరు: మండలంలోని స్టేషన్ ఆవరణలో మంగళవారం వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ వెంకటనారాయణ ఓ ప్రకటనలో తెలియజేశారు. మద్యం అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాలు, ఆటో, కార్లకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు డిపాజిట్‌గా రూ. 2 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రేపటి నుంచి పింఛన్ల పంపిణీ

బత్తలపల్లి: సామాజిక పింఛన్ల సొమ్మును బుధవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ సాయిమనోహర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 6,267 మందికి పింఛన్లు అందుతున్నట్లు తెలిపారు. రూ.1,73,91,250 విడుదలైనట్లు పేర్కొన్నారు. వలంటీర్లకు సహకరించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ధర్మవరం: పట్టణంలోని 25వ వార్డు లక్ష్మీచెన్నకేశవపురంలో నివసిస్తున్న రామచంద్ర భార్య కుళ్లాయమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. సోమవారం విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు సాయం అందించానని తెలిపారు.

తనకల్లు: స్థానిక సంజీవునగర్‌కు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త ఆదినారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులరెడ్డి మృతుని కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థికసాయం చేశారు. ఆ మొత్తాన్ని సోమవారం నాయకులు ముస్తఫా, లక్ష్మీపతి, జనార్ధన్‌రెడ్డిల చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేయించారు.

నల్లచెరువు: ఓరువాయి గ్రామం మద్దేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన బావన్న(75) మరణించిన విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నాయకుడు పాల్యం సుధాకర్, మృతుని కుటుంబానికి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి ఉన్నారు.

రోడ్డు పనుల ప్రారంభం

నల్లచెరువు: మండల పరిధిలోని నీలవాండ్లపల్లి నుంచి మూలవంక పొలాల వరకు మంజూరైన మట్టి రోడ్డు పనులను సోమవారం ఎంపీడీఓ శకుంతల ప్రారంభించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.9.97 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ లక్ష్మీదేవి,ఈసీ బాలు నాయక్, తదితరులున్నారు.

నిత్య పరిశోధకులుగా ఉండాలి

ప్రశాంతి నిలయం: ప్రతి విద్యార్థి నూతన అంశాల్లో విజ్ఞానం సాధించేందుకు నిత్య పరిశోధకులుగా ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మథమెటిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ క్యాంపస్ ఆధ్వర్యంలో సోమవారం సంస్కృతీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 13వ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పరీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ పద్మావతి మాట్లాడుతూ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, తృతీయ బహుమతిగా రూ.7 వేలు అందిస్తామన్నారు.

స్థల మంజూరుకు వినతి

ఓడీ చెరువు: మహమ్మదాబాద్ క్రాస్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని గ్రామైఖ్య సంఘం మహిళలు, వైకేపీ సిబ్బంది సోమవారం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందించారు. వారం రోజుల్లో 5 సెంట్ల స్థలం పట్టా ఇస్తానని తహసీల్దార్ శ్రీధర్ హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. సంఘాల సభ్యురాళ్లు వరలక్ష్మి, మహేశ్వరి, రవణమ్మ, జ్యోతి, తదితరులున్నారు.

అర్హులందరికీ పరికరాలు

కనగానపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రాయితీతో బిందుసేద్య పరికరాలు అందిస్తోందని మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటరాముడు తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు, వ్యవసాయాధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. మండలంలో ఇప్పటి వరకు 2 వేల మంది దాకా రైతులు బిందు సేద్య పరికరాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇప్పటికే 350 మంది రైతులకు పరికరాలు కూడా అందజేసినట్లు ఎంఏఓ రవిశంకర్ తెలిపారు. సమావేశంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతిప్రసాద్, ఏఓ కృష్ణకుమారి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాగముని, లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ధర్మవరం: ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నామని చైర్‌పర్సన్ లింగం నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

5న ఉచిత గుండె వైద్య శిబిరం

పార్థసారథినగర్‌లో ఫిబ్రవరి 5న వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఎమ్మార్సీలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుంది.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

రూ. 1.56 లక్షల లబ్ధి పొందాం



మా కుటుంబానికి సీఎం జగన్ ఎంతో మేలు చేశారు. జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ సున్నావడ్డీ, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ రైతు భరోసా, జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ చేయూతతో కలిపి రూ.1,56,159 లబ్ధి పొందాం. ప్రభుత్వ సాయంతో హాయిగా జీవనం సాగిస్తున్నాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రుణం తీర్చుకోలేనిది.

– షేక్ వహీదా, గృహిణి, మసీదు వీధి, తలుపుల



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

• ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తలుపుల: సంక్షేమ పథకాలను చెంతకే చేరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి కోరారు. మండలకేంద్రంలోని బీసీ కాలనీ, చాకల వీధి, పూలబజార్, దిగువపేటల్లో ఎంపీపీ రఫినాయక్, సర్పంచ్ శ్రీలత, ఉపసర్పంచ్ డిక్‌బాబు (క్రిష్టారెడ్డి) ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పూలబజార్, దిగువపేట దిగువ ప్రాంతంలో నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి పలువురు తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఇంజినీరింగ్ అసిస్టెంట్ భాను ప్రకాష్‌రెడ్డిని అండర్ డ్రైనేజీకి ఎస్టిమేట్ తయారు చేయాలని ఆదేశించారు.పింఛన్లు, పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని పలువురు కోరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఫయాజ్ అహమ్మద్, సర్పంచ్‌లు శ్రీరామ్‌రెడ్డి, సుగుణమ్మ, వెంకటనారాయణ, షేక్షావలి, టోపీ రమణ, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ పీర్, రాజగోపాల్‌రెడ్డి, మౌలా, శ్రీనాథ్, గంగరాజు, హరి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నారేవాండ్లపల్లిలో..

తనకల్లు: తవళం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30కు నారేవాండ్లపల్లిలో ప్రారంభమయ్యే కార్యక్రమానికి అధికారులు, స్థానిక ప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



రామినేపల్లిలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

• ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామినేపల్లిలో వైస్ ఎంపీపీలు బోయ రామాంజనేయులు, మన్నల వరలక్ష్మితో కలిసి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపలోనూ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి లబ్ధిదారులకు బుక్‌లెట్లు పంపిణీ చేశారు. ఏమైనా సమస్యలుంటే తనకు తెలియజేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించేందుకే మీ వద్దకు వచ్చినట్లు తెలిపారు.

మా పాలన పార్టీలకతీతం..

గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ సానుభూతి పరులకే పథకాలు అందేవని, ప్రస్తుతం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి పథకం వలంటీర్ల ద్వారా ప్రతి గడపకూ అందుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించాలని సీఎం పదే పదే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ప్రతి కుటుంబానికీ ఏదో రకంగా లబ్ధి చేకూరుతుందోనన్నారు. అర్హత ఉంటే పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ప్రజలు ధైర్యంగా చెప్పుకునేలా పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో జగనన్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనరసింహులు, ఎంపీడీఓ సాల్మన్, ట్రాన్స్‌కో ఏఈ రమాదేవి, అనంతపురం జెడ్పీటీసీ సభ్యుడు జూటూరు చంద్రకుమార్, మరూరు సొసైటీ అధ్యక్షుడు కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గవ్వల పరంధామ తదితరులున్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కోటి సూర్యప్రకాష్ బాబు, లబ్ధిదారులు

బత్తలపల్లి: బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో సోమవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి జగనన్న చేదోడు పథకం లబ్ధిదారులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు మాట్లాడుతూ షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి పథకాలు చేపట్టలేదన్నారు. మూడేళ్లుగా ఒక్కో లబ్ధిదారుడు రూ.30 వేల వరకు ఆర్థిక సాయం పొందారన్నారు. కార్యక్రమంలో సర్పంచు అక్కిం దామోదర్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, నాయకులు జిక్రీయా, నాగభూషణ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ ఓర్వలేక అసత్య కథనాలు



మాట్లాడుతున్న నాయకులు

చెన్నేకొత్తపల్లి: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి నియోజకవర్గంలో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక పరిటాల కుటుంబం పచ్చ పత్రికల్లో అసత్య కథనాలు రాయిస్తోందని వైఎస్సార్ సీపీ నాయకులు ఆరోపించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సంక్షేమ పథకాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అది చూసి ఓర్వలేక పరిటాల సునీత, పరిటాల శ్రీరాంలు తమ రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారడంతో ఎమ్మెల్యే కుటుంబంపై పచ్చ మీడియాను అడ్డు పెట్టుకుని అసత్య కథనాలు రాయిస్తున్నారన్నారు. పరిటాల కుటుంబం పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో దౌర్జన్యాలు, ఫ్యాక్షన్ రాజకీయాలు చేసింది ఈ ప్రాంత ప్రజలకు బాగా తెలుసన్నారు. ఇటీవల తోపుదుర్తిలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరకు అశేషజనం రావడంతో దిక్కుతోచని పరిటాల కుటుంబం మతిభ్రమించి దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే కుటుంబంపై నీతిమాలిన చర్యలకు పాల్పడితే పరిటాల కుటుంబాన్ని నియోజకవర్గం నుంచి తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, నాయకులు ఎస్‌టీడీ శ్రీనివాస రెడ్డి, మనేరు నరసింహులు, చిన్నా, ఓబులేసు, ప్రసాద్, చెన్నారెడ్డి, నారాయణ స్వామి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాపూజీకి ఘన నివాళి

పుట్టపర్తి టౌన్: సత్యం, అహింసా మార్గం ద్వారా స్వాతంత్య్రం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అని ప్రిన్సిపాల్ లక్ష్మయ్య పేర్కొన్నారు. సోమవారం బుక్కపట్నం డిగ్రీ కళాశాలలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళర్పించారు. అధ్యాపకులు రవికుమార్, వెంకటేశ్వర ప్రసాద్, ఆదినారాయణ, ఓబయ్య, చంద్రమోహన్, ఆనంద్, వెంకటేశ్వర్లు, వినయ్, తదితరులున్నారు.

కదిరిలో..

కదిరి టౌన్: గాంధీజీ వర్ధంతి వేడుకలను రాణీపేట స్కూల్‌లో నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడావరప్రసాద్, కార్యదర్శి ఆనందబాబు, నాయకులు ధన్యిత్, రంగనాయకులు, బాలాజి, సోమిశెట్టి, సతీష్, బాబు, తదితరులున్నారు.

గాంధీజీ సేవలు మరువలేనివి

ముదిగుబ్బ: సత్యాగ్రహమే ఆయుధంగా అహింసే మార్గంగా కోట్లాది మంది భారతీయుల ఆత్మాభిమానాన్ని చూరగొన్న మహాత్ముడి సేవలు మరువలేనివని ఎంపీపీ ఆదినారాయణ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

కల్యాణోత్సవాలు ప్రారంభం



పట్టువస్త్రాలను ఊరేగిస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: భద్రావతి భావనా ఋషీంద్రుల 57వ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాండురంగ స్వామి ఆలయం నుంచి మార్కండేయస్వామి దేవాలయం వరకు పట్టువస్త్రాలను ఊరేగించారు. మంగళవారం నిర్వహించే కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరవుతారని పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షుడు జక్కా చిన్న శింగరయ్య, ఉపాధ్యక్షులు జింకా రామంజినేయులు, ప్రధాన కార్యదర్శి జింకా చిన్నప్ప, కోశాధికారి పొరాళ్ల పుల్లయ్య తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు.

ముగిసిన డైట్ సెమిస్టర్

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 24 నుంచి జరుగుతుతున్న డీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు ముగిశాయి. సోమవారం పరీక్షా కేంద్రాన్ని ఇన్‌చార్జ్ డీఈఓ మీనాక్షి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో డిపార్టుమెంట్ అధికారి గోపాల్, చీఫ్ సూపరెండెంట్ నాగపద్మజ, తదితరులు పాల్గొన్నారు.

పని దినాలు పెంచాలి

ఎన్పీకుంట: ఉపాధిహామీ పనిదినాలు 200కు పెంచాలని ఎంపీపీ ఈటి రాము విన్నవించారు. మండల కేంద్రంలో సోమవారం కేంద్ర బృందం సభ్యులు సంతోష్‌ప్రధాన్, ప్రదీప్‌కుమార్ పర్యటించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. మండలంలో చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల ధరలు పెరగడంతో గిట్టుబాటు కాక చాలా మంది రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 200 పనిదినాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏపీడీ శివశంకర్, ఎంపీడీఓ ఆదినారాయణ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, ఆర్బీకే చైర్మన్ ఆదినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

రామగిరి: పేరూరు పంచాయతీలోని 1,200 మంది విద్యార్థులకు గాలిమరల కంపెనీ అధికారులు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. పేరూరుడ్యాంలోని జెడ్పీహెచ్ పాఠశాలలో 317 మందికి, ఏపీ ఆర్‌ఎస్ పాఠశాలలోగల 490 మందికి, దుబ్బార్లపల్లి, ఏడుగురాకులపల్లి, పి.కొత్తపల్లి, పీఆర్.కొట్టాల, పేరూరులోని పాఠశాలల్లో ఎంపీపీ కర్రెన్న, సర్పంచ్ రాజేష్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కంపెనీ ప్రతినిధులు రాధాకృష్ణ, అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏటా చలికాలంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓబులేసు, హెచ్ఎం ప్రసన్నలక్ష్మి, నాయకులు మొండెప్ప, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, బేగుల రాజు, నారాయణ, బాలరాజు, వెంకటేశులు, రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే నిజమైన స్వాతంత్య్రం

పుట్టపర్తి టౌన్: ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజ్యాధికారం సాధించినప్పుడే నిజమైన స్వాతంత్య్రం వచ్చినట్లని ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానిపల్లి కుళ్లాయప్ప పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి సాయిఆరామంలో ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ రాంప్రసాద్ అధ్యక్షతన ఎస్సీల చైతన్య వేదిక నిర్వహించారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా చంద్ర, ప్రధాన కార్యదర్శిగా నరశింహులు, కార్యదర్శిగా శంకరయ్య, సహాయ కార్యదర్శిగా నాగేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దానియల్, కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు. కొత్త సభ్యులను కుళ్లాయప్ప అభినందించారు.

కుష్టువ్యాధిపై ఆందోళన వద్దు



తాడిమర్రిలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

తాడిమర్రి: కుష్టువ్యాధి పట్ల ఆందోళన పడరాదని, క్రమం తప్పకుండా మందులు వాడితే నివారణ సాధ్యమేనని డాక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం సర్పంచ్ బండారు బాలమ్మ, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ హేమలత, ఎంపీహెచ్ఓ నారాయణస్వామి, ఆరోగ్య కార్యకర్త జానకీరామ్, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

'కుష్టు'పై అవగాహన పెంపొందించుకోవాలి

బత్తలపల్లి: కుష్టువ్యాధిపై ప్రజలందరూ అవగాహన పెంపొందించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి తేజశ్రీ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని 'స్పర్శ, కుష్టువ్యాధి'పై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ స్పర్శలేని మచ్చలు, కనురెప్పలు మూతపడకపోవడం, చేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం లాంటి లక్షణాలుంటే ఆశా కార్యకర్త, ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షక సిబ్బంది చంద్రశేఖర్‌రెడ్డి, వేమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నివారణే లక్ష్యం

పుట్టపర్తి టౌన్: కుష్టు వ్యాధి నివారణే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి పేర్కొన్నారు. పుట్టపర్తి ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యుడు ఫణీంద్ర ఆధ్వర్యంలో కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. కౌన్సిలర్ చెరువుభాస్కర్‌రెడ్డి, డాక్టర్ జ్యోత్స్న, ఫణీంద్ర, తదితరులున్నారు.

అవగాహన ర్యాలీ

ముదిగుబ్బ: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మలకవేమల క్రాస్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగేంద్ర ఆధ్వర్యంలో కుష్టువ్యాధిపై ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, పీహెచ్ఎన్ లక్ష్మీ నరసమ్మ న్నారు.

డాక్టర్‌కు సన్మానం

రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న డాక్టర్ నాగేంద్ర నాయక్‌ను ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మార్మోగిన శివనామస్మరణ

బత్తలపల్లి: మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వెలసిన ముష్టూరు కాటమయ్యస్వామి దేవస్థానం శివనామస్మరణతో మారుమోగింది. సోమవారం శివమాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త, గురుస్వామి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన వందలాది మంది భక్తులు కాటమయ్య స్వామి కొలువైన కొండ చుట్టూ మేళతాళాలు, మంగళవాయిద్యాలతో శివనామస్మరణతో ప్రదక్షిణలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి రాజగోపాల్‌రెడ్డి, గోపాల్, నరేష్, నారాయణస్వామి, శివయ్య, శంకరయ్య, రంగానాయుడు, నాయుడు, కృపాకర్, రాజేష్, కాశప్ప, వెంకటనారాయణ, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

రెన్యూవల్ చేసుకోండి

కదిరి అర్బన్: కదిరి ఏడీసీసీ బ్యాంక్ పరిధిలోని సైదాపురం సహకార పరపతి సంఘంలో క్రాప్ లోన్ తీసుకున్న రైతులు రెన్యూవల్ చేసుకోవాలని సంఘం చైర్మన్ ఆంజనేయులు, సీఈఓ బయారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సచివాలయాల్లో 1బీ ఫారం, నకలు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, భూమి పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, అడంగల్, 4 ఫోటోలు తీసుకుని వడ్డీ కట్టి రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు.

'స్పందన' ప్రతిష్టాత్మకం

తాడిమర్రి: గ్రామ సచివాలయాల్లో స్పందన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తహసీల్దార్ నాగరాజు ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి అధికారులు తప్పక హాజరవ్వాలన్నారు.

అర్జీలపై దృష్టి సారించండి

బత్తలపల్లి: స్పందన కార్యక్రమంలో అందే అర్జీలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ యుగేశ్వరిదేవి పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంతో పాటు గ్రామ సచివాలయాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో 6 అర్జీలు అందినట్లు తెలిపారు.

వాగు భూముల్లో పట్టాలివ్వం

ఓడీ చెరువు: తోపు, వాగు భూముల్లో ఇంటి పట్టాలు ఇచ్చేదిలేదని తహసీల్దార్ శ్రీధర్ తేల్చి చెప్పారు. మండలంలోని ఎం.కొత్తపల్లి సర్వే నెంబర్ 241-7 లో రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు సోమవారం ఎర్రజెండాలు పాతారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీధర్, ఏఎస్ఐ కిషోర్‌రెడ్డి అక్కడికి చేరుకుని జెండాలను తొలగించారు. తహసీల్దార్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 241-7 తోపు పరంబోకు కింద ఉందని, అక్కడ ఎవరికీ ఇంటి పట్టా ఇచ్చేది లేదన్నారు.

సంక్షిప్త సమాచారం

భూ పంపిణీలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత కల్పించాలి

కనగానపల్లి: ప్రభుత్వం చేపడుతున్న భూ పంపిణీలో భూమి లేని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు తగు ప్రాధాన్యత కల్పించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగాలపల్లి పెదన్న అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో తహసీల్దార్ పీవీ రమణకు వినతిపత్రం అందించారు.

శ్మశాన వాటికలకు స్థలం చూపాలి

తనకల్లు: మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ఉన్న దళితవాడలకు శ్మశాన వాటికల కోసం స్థలాన్ని చూపాలని దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తోపు పారేసు, నరసింహులు, వెంకటరమణప్ప, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో జీతభత్యాలు చెల్లించాలి

బత్తలపల్లి: పారిశుద్ధ్య కార్మికులకు జీతభత్యాలను సకాలంలో చెల్లించాలని జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బోయ సాంబశివ, సీపీఐ నాయకులు గోగుల వెంకటేష్ తదితరులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. దంపెట్ల గ్రామంలో కార్మికుడు వీరనారప్ప మృతి చెందితే పంచాయతీ కార్యదర్శి ఎంపీడీఓకు సమాచారం ఇవ్వకుండా జీవితాలతో ఆటలాడాన్నారన్నారు.

1న యోగివేమన కల్యాణ మంటపానికి భూమిపూజ

కదిరి అర్బన్: కాళసముద్రం సమీపంలో యోగివేమన కదిరి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న రెడ్డి కళ్యాణమంటపానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు రామచంద్రారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

ఎన్పీకుంట: ఏపీఓ చంద్రశేఖర్, టీఓ ఆంజినప్ప గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అవార్డు అందుకున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ ఈటె రాము, ఉపాధిహామీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించారు.

సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించాలి

కదిరి అర్బన్: సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్‌నాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆర్డీఓ రాఘవేంద్రకు వినతి పత్రం సమర్పించారు.

బురుజు తొలగించాలని వినతి

అమడగూరు: మండలంలోని ఆటో స్టాండ్ వద్ద ఉన్న బురుజును తొలగించాలని హ్యూమన్ రైట్స్ కదిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయక్ సోమవారం స్పందనలో వినతి పత్రం అందించారు. కూలిపోయే స్థితిలో ఉన్న బురుజు రోడ్డు పక్కన, ఇళ్ల పక్కనే ఉండటంతో భయాందోళనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు.

అన్నదానం

ధర్మవరం అర్బన్: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సోమవారం పరమపిత వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు యోగిముక్తేశ్వరి మాతాజీ, ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్‌నాయక్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.